క్లుప్తంగా

ఆర్థిక సాయం



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని పద్మశాలివాడలో నివాసం ఉంటున్న వల్స ఓమ్రాన్ ఇల్లు ఇటీవల కురిసిన వర్షానికి నేలమట్టమయింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు రూ.10వేల ఆర్థిక సాయం చేయగా ఈ నగదును బీఆర్ఎస్ నాయకులు బాధితుడికి మంగళవారం అందజేశారు. తాడూరి రఘు, బాస పుల్లయ్య గండెపల్లి నర్సయ్య, ఎండీ ఖలీల్, లొట్టపిట్టల రాజేష్, చిప్ప నాగరాజు, ఆకునూరి యశ్వంత్, గండేపల్లి ఈశ్వరయ్య, వలస మొండయ్య, ఆకునూరి రాజు, వలస సతీష్, గండేపల్లికృష్ణ, వలస నరేష్, నావని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహిళ మృతి

రేగొండ: అనారోగ్యంతో రుతు (26) మృతి చెందిన సంఘటన మండలంలోని రేపాక గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బతుకుదెరువు కోసం మధన్‌కుమార్, రుతు దంపతులు రెండేళ్ల క్రితం మండలంలోని రేపాక గ్రామానికి వలస వచ్చి కూలీ పని చేసుకుంటూ జీవనం గడిపేవారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల నేపథ్యంలో ఓటు వేసేందుకు మధన్‌కుమార్ స్వగ్రామానికి వెళ్లాడు. కాగా, ఉదయం మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా చుట్టూ పక్కల వారు 108 కు సమాచారం ఇచ్చారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

కలుషిత నీరుతాగి గొర్రెలు మృత్యువాత



టేకుమట్ల: కలుషిత నీరు తాగి గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన మండల పరిధిలోని ద్వారకపేటలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితులు గట్టుమల్లు, చేపూరి మల్లయ్య, గాజు గట్టయ్య, మద్దూరి మధునయ్యల కథనం ప్రకారం.. రోజులాగే జీవాలను మేతకు తీసుకెళ్లారు. ఎక్కడో కలుషిత నీరుతాగి 20జీవాలు అపస్మారక స్థితికి చేరుకున్నాయి. వెంటనే పశువైద్యాధికారి వివేక్‌కు సమాచారం అందించగా అక్కడకు చేరుకుని వైద్యం అందించగా 10జీవాలు కోలుకున్నాయి. మరో 10జీవాలు మృత్యువాత పడ్డాయి. సమాచారం అందించగానే అక్కడకు చేరుకుని వైద్యం అందించిన వైద్య సిబ్బంది శారద, ఆరె రాజేందర్, మేకల కుమార్, వనిలకు పెంపకం దారులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి



కాటారం(మహదేవపూర్): విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మహదేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మహదేవపూర్ గ్రామానికి చెందిన దొడ్డిపట్ల మధు అనే రైతు తన రెండు దుక్కిటెద్దులను మేత కోసం వదిలాడు. ఎడపల్లి శివారులోని పొలంలో పశుగ్రాసం మేస్తూ ఓ ఎద్దు ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని రైతు కన్నీరుమున్నీరయ్యాడు. అధికారులు స్పందించి ఆర్థిక సాయం అందేలా చూడాలని మధు వేడుకున్నాడు.

వైభవంగా ఎల్లమ్మ బోనాలు



బోనాలతో వెళ్తున్న గౌడ కులస్తులు



పోతరాజు, ఎల్లమ్మ వేషధారణలో కళాకారులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగ సందర్భంగా సోమవారం రాత్రి గౌడ కులస్తులు రేణుక ఎల్లమ్మకు బోనాలు చేశారు. పోతరాజు, ఎల్లమ్మ, తదితర వేషధారణలో కళాకారుల విన్యాసాలు ప్రజలను ఆకట్టుకున్నారు. డీజే పాటలతో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పండుగను నిర్వహించుకున్నారు. గ్రామంలోని ప్రజలు, గౌడ కులస్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని అక్కడ అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. ఊరిపొలిమేరల్లో ఎలాంటి దుష్టశక్తులు రాకుండా దిష్టికుంబాలను ఏర్పాటు చేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి నరేందర్, ఉపాధ్యక్షుడు గద్దం మహేష్, ఆలయ చైర్మన్ కూనూరు అశోక్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్లపెల్లి వెంకటస్వామి, గద్దం రాజమౌళి, మోడెం రమేష్, బూర రాజయ్య, సప్పిడి రాంనర్సయ్య, తాళ్లపెల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రికి ఘన స్వాగతం



స్వాగతం పలుకుతున్న నాయకులు

కాటారం: మండలంలోని ధన్వాడలో మంగళవారం నిర్వహించిన శ్రీదత్తాత్రేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలకు వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలకు యువనాయకుడు శ్రీనుబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాటారం సబ్ డివిజన్‌లోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున గంగారం క్రాస్ వద్దకు చేరుకొని స్వాగతం పలికి పుష్పగుచ్ఛలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జేబు దొంగల చేతివాటం..

కాటారానికి వచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి, ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ శ్రేణుల స్వాగతం పలికే క్రమంలో జేబు దొంగలు చేతివాటం ప్రదర్శించారు. నాయకులు, కార్యకర్తల మధ్యలో కలిసి పోయి దొంగతనాలకు పాల్పడ్డారు. ఓ కాంగ్రెస్ నాయకుడి జేబులో నుంచి పర్స్‌తో పాటు రూ.పదివేలు, మరో ఇద్దరు ముగ్గురు నాయకుల జేబులో నుంచి రూ.వెయ్యి నుంచి రూ.3వేల వరకు కాజేశారు. కాగా ఓ జేబుదొంగను పోలీసులు గుర్తించి పట్టుకున్నట్లు తెలిసింది. సదరు దొంగ ఏలాంటి వివరాలు చెప్పక పోవడంతో స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

గోవిందరావుపేట: మండల పరిధిలోని మాన్యతండాలో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. గ్రామ పెద్దలు అజ్మీరా సమ్మయ్య, భూక్య అమర్ సింగ్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి అర్చకులు తిరుక్కోవల్లూరు ఉదయ భాస్కర స్వామి, హరీష్ వేద మంత్రాలతో గణపతి పూజ, దుర్గాదేవి పూజ, నవగ్రహ ఆరాధన చేసి పూర్ణాహుతి నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామ ప్రజలు, భక్తులు గ్రామంలో కొలువుదీరిన అంజనేయ స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మకు బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో దరావత్ వెంకట్రామ్, భూక్య సోనియా, బానోత్ రవి, కొర్ర సీతారాం, భూక్య బాలు, అజ్మీర వెంకటేష్, వగావత్ లాలు, వగావత్ చిన్న రాజు, వగావత్ పెద్ద రాజు, భూక్య సర్దార్, పోరిక కృష్ణ, పోరిక రమేష్, ధరావత్ రవీందర్, కొర్ర రాజేష్, వాంక్‌డోత్ రవి, అఖిల్, అశోక్ పాల్గొన్నారు.

చందనం పూజ



స్వామివారి చిత్రపటం అందజేస్తున్న స్వాములు

ములుగు: ములుగు మండలం మల్లంపల్లిలో హనుమాన్ మాలాధారణ స్వాములు, భక్తులు ఎడ్ల అనిల్ రెడ్డి, మూల గణేష్‌రెడ్డి మంగళవారం చందనపూజ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్‌కుమార్ హాజరై స్వామివారికి పూజలు చేశారు. చందనోత్సవం సందర్భంగా గ్రామంలోని పలు కాలనీలు స్వామివారి నామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా మాలాధారణ స్వాములకు బాదం ప్రవీణ్‌కుమార్ హనుమాన్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో గొర్రె కుమార్, శ్యాంరావు, ద్రోణాచారి, మొర్రి రాజుయాదవ్ పాల్గొన్నారు.

సన్మానం



అభినందనలు తెలుపుతున్న నాయకులు

భూపాలపల్లి అర్బన్: ఏరియా సర్వే ఆఫీసర్‌గా ప్రమోషన్‌పై మణుగూరుకు వెళ్తున్న శైలేందర్‌కుమార్‌ను ఏఐటీయూసీ బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో శాలువతో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఏరియా కేటీకే 5వ గని ఆవరణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అసిఫ్‌పాషా, దోర్నాల తిరుపతి, నారాయణమూర్తి, రాజేందర్, కుమార్, నాగేంద్రబాబుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

ఆత్మకూరు : మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం తెలంగాణ ధూపదీప నైవేద్య సంఘం ఆత్మకూరు, దామెర మండలాల సంయక్త సమావేశం నిర్వహించారు. ఇందులో ఆత్మకూరు, దామెర మండలాల సంయక్త కమిటీని ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొలనుపాక వీరమల్లయ్య, ప్రధాన కార్యదర్శులుగా లేదాల్ల శ్రీనివాసులు, కొట్టురి సుధీర్‌కుమార్, కోశాధికారిగా ఆరుట్ల మాధవమూర్తిని ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. తమ నియామకానికి సహకరించిన రెండు మండలాల ధూపదీప నైవేద్య అర్చకులకు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల మధుకర్‌శర్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి వచ్చునూరి రవీందర్‌శర్మ, జిల్లా అధ్యక్షుడు, సిద్ధాంతి గణేశ్‌కుమార్, పరకాల డివిజన్ అధ్యక్షుడు కొలనుపాక భాస్కరశాస్త్రీ, రెండు మండలాల అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

గోవిందరావుపేట: మండల పరిధిలోని దుంపెల్లిగూడెంకి చెందిన కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డికి నాలుగు రోజులుగా వాట్సప్‌లో వేధింపులు జరుగుతుండగా మంగళవారం పస్రా పోలీ స్‌లను ఆశ్రయించాడు. వివరాల్లోకి వెళ్లితే కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డికి నాలుగు రోజులు నుంచి ఓ ఫోన్ నంబర్ నుంచి వాట్సప్‌లో అసభ్యకరంగా సందేశాలు వస్తున్నాయి. ఆ నంబర్‌కు ఫోన్ చేస్తే కట్ చేసి తిరిగి అసభ్య పదజాలంతో వాట్సప్‌లో పలుమార్లు దూషిస్తున్నారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు పస్రా ఎస్సై కమలాకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

ఆరోగ్య మహిళా కేంద్రంలో వైద్యపరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి భవ్యశ్రీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర ఆరోగ్య మహిళా కేంద్రంలో మహిళలకు వైద్య పరీక్షలను ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 76 మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. 36 మంది వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించారు. సేకరించిన రక్త నమూనాలను పరీక్షలకు ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు వైద్యాధికారి తెలిపారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆశవర్కర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు



నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్

గోవిందరావుపేట: జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు తల్లి టాన్యా రాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట గోవింద్ నాయక్, నర్సింహ నాయక్, తలశీల ప్రసాద్, దేవా, గూడూరు శ్రీను, హనుమంతరావు, సాంబయ్య, కీర్తి రవి, అంకూస్, ఫక్రుద్దీన్, వెంకన్న, ప్రకాశ్ పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని చైన్‌పాక మాజీ సర్పంచ్ రేణుకుంట్ల స్వరూప భర్త సదానందం(42) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని జెడ్పీటీసీ గొర్రె సాగర్ మంగళవారం పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కూర మహిపాల్ రెడ్డి, జూకల్ మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, నాయకులు పల్లే శశిధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి

ఖానాపురం: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు తెలిపారు. మండలంలోని ఐనపల్లిలో హరితమిత్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో 'ఏ' గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2203, కామన్ రకాలకు రూ.2183 చొప్పున చెల్లించి కొనుగోలు చేస్తారని తెలిపారు. ధాన్యం కొనుగోలు తర్వాత సకాలంలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని చెప్పారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ (డీటీ) స్వప్న, పీఏసీఎస్ సీఈఓ ఆంజనేయులు, మేరుగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న యువకులు

కమలాపూర్ : రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనని, ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ నరేష్ పిలుపునిచ్చారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజుతో పాటు 12 మంది రక్తదానం చేశారు. పరకాల బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు వారి నుంచి రక్తం సేకరించారు. అనంతరం డాక్టర్ నరేష్ మాట్లాడుతూ.. నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆ ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు అత్యవసర సమయంలో రక్తం అందకపోవడంతో మృతి చెందుతున్నారన్నారు. అలాంటి వారి కోసం రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. పరకాల బ్లడ్‌బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ వరుణ్, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి, ప్రశాంత్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ములుగు: కురుస్తున్న వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కొనుగోలు చేయాలని కొత్తూరు ఎంపీటీసీ సభ్యురాలు మాసిపెద్ది పుష్పలతసత్యనారాయణరావు కోరారు. గ్రామ సమీపంలోని కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు నానాతంటాలు పడుతున్నారని అన్నారు. అధికారులు సాకులు చెప్పకుండా మద్దతు ధరతో కొనుగోలు చేసి వెంటనే తరలించాలని కోరారు.

'బలరాంనాయక్ గెలుపు ఖాయం'

నెహ్రూసెంటర్: ఇండియా కూటమి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు ఖాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కూటమి గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో సీపీఐ శ్రేణులు ఎంతగానో కృషి చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుపు కోసం సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా కార్యవర్గం, జిల్లా సమితి, గ్రామ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులకు అభినందలు తెలిపారు.

గూడూరు: ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అధిక మెజార్టీతో గెలుస్తాడని మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టినట్లుగా ప్రజలు ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై ఎంపీగా బలరాంనాయక్ గెలుపు కోరారన్నారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో ఓటు వేసిన ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఏర్పాటు చేసిన సమావేశంలో బలరాంనాయక్ గెలుపుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, వాంకుడోతు కొమ్మాలు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ శివ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పక్షానే ప్రజలు నిలిచారు

కేసముద్రం: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షానే ప్రజలు నిలిచారని పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సరళిపై పార్టీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్, బీజేపీలు కలసి, కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేశారని, అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను, కేంద్రం ఇచ్చిన ఐదు న్యాయాలను ప్రజలు విశ్వసించారన్నారు. కార్యక్రమంలో ధన్నసరి సొసైటీ మాజీ అధ్యక్షుడు బండారు వెంకన్న, డీసీసీ కార్యదర్శి తండా వెంకన్న, సంపత్, కీర్తి సురేందర్, సారయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, గణేష్, మహేందర్ పాల్గొన్నారు.

మద్దతుగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు

గార్ల: పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి బలరాంనాయక్‌కు మద్దతుగా నిలిచి ఓట్లు వేసిన మండల ఓటర్లకు సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

శంభాజీ మహరాజ్ జయంతి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న సమితి సభ్యులు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ధర్మవీర్ శంభాజీ మహరాజ్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో ధర్మ జాగరణ మండల ప్రముఖ్ రాణాశంకర్ మాట్లాడుతూ.. తండ్రి ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడిచిన మహాయోధుడు ధర్మవీర్ బీరుదాంకితుడు శంభాజీ మహరాజ్ అన్నారు. ఔరంగజేబు చేతిలో ఎన్నో చిత్రహింసలకు గురైనప్పటికీ తన స్వధర్మాన్ని వీడకుండా ఎంతోమంది హిందూ యోధులకు స్ఫూర్తినిచ్చాడని, అలాంటి మహావ్యక్తి అడుగుజాడల్లో యువత నడవాలని కోరారు. అలాంటి గొప్ప వీరుడి జయంతి వేడుకలు నిర్వహించడం చాలా గర్వకారణమని తెలిపారు. కార్యక్రమంలో సుశ్రుత ఫౌండేషన్ అధినేత డాక్టర్ చౌకీదార్ రవీందర్ నాయక్, వివిధ క్షేత్రాల సభ్యులు మార్కపురి శ్రావణ్, రామరాజు ప్రేంసాగర్, మైస రోహిత్, రవికుమార్ యాదవ్, నల్ల కిరణ్ కుమార్ గుప్తా, బొడ్డుపల్లి ప్రవీణ్, గౌతమ్ కుమార్, అనిల్, పెద్ది సురేష్, కుంట రజిత, యశ్వంత్ పాల్గొన్నారు.

'దోస్త్' అడ్మిషన్లు షురూ

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను సైతం ప్రకటించిన నేపథ్యంలో డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించారు. ఈసందర్భంలోనే డిగ్రీలో ప్రవేశాల కోసం దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేశారు. 2024–25 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ దోస్త్‌కు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. మే 6నుంచి ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభమైంది.

రిజిస్ట్రేషన్ విధానం..

ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నంబర్ గల విద్యార్థులు నేరుగా దోస్త్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అనుసంధానం కాకుంటే తల్లిదండ్రుల ఫోన్ నంబర్ ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులు టీ-యాప్ పోలియో ద్వారా సెల్ఫీతోనూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఐడీ, పిన్ నంబర్ వస్తుంది. వాటిని ఉపయోగించి దరఖాస్తు ఫారం వివరాలు నింపాలి. కోరుకున్న కళాశాలో సీటు వస్తే సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా కన్ఫర్మేషన్ చేసుకోవాలి. ఏ దశ కౌన్సెలింగ్‌లో అయినా సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా కన్ఫర్మేషన్ చేసుకున్న విద్యార్థి జూన్ 29 నుంచి జూలై 05 మధ్య కళాశాలకు వెళ్లి ధ్రువపత్రాలను సమర్పించి ఫీజు చెల్లించాలి. మొదటి ఫేస్ రిజిస్ట్రేషన్లు మే 6-25వరకు, వెబ్‌ఆప్షన్ల నమోదు మే 15-27, సీట్ల కేటాయింపు జూన్ 3, రెండో దశ రిజిస్ట్రేషన్లు జూన్ 4నుంచి 13 వరకు, వెబ్‌ఆప్షన్ల నమోదు జూన్ 04-14, సీట్లు కేటాయింపు జూన్ 18, మూడో దశ రిజిస్ట్రేషన్లు జూన్ 19-25, వెబ్ ఆప్షన్లు నమోదు జూన్ 19నుంచి 26వరకు, సీట్ల కేటాయింపు జూన్ 29న, ఫస్టియర్ సెమిస్టర్ తరగతులు జూలై 8న ప్రారంభం.



మానుకోటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల

సద్వినియోగం చేసుకోవాలి



కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో సకల సౌకర్యాలతో, అనుభవజ్ఞులైన ఆధ్యాపకులతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థినులకు హాస్టల్ వసతి కలదు. ఇట్టి అవకాశాన్ని ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

- డి.రాజు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, మానుకోట

బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



గూడూరు: మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. దేవాలయ ప్రాంగణంలో మంగళవారం ఆలయ కమిటీ ప్రతినిధులు, కుల పెద్దలతో కలసి సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం బ్రహ్మోత్సవ కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేరుగు నరేష్‌గౌడ్, కాల్సాని వేణుమాధవ్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలునాయక్, ఏపూరు వెంకట్‌రెడ్డి, పింగిళి శ్రీనివాస్, శివరాత్రి సంపత్, సురేందర్, మల్లయ్యగౌడ్, వెంకటయ్య, యాకయ్య పాల్గొన్నారు.